అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 18 ఆగస్టు 2025 | పేజీలు : 04

అనంతలో ఎమ్మెల్యే ఆడియో వైరల్

- సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్ పై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి నోరు పారేసుకున్న ఆడియో వైరల్
- ఆ ఆడియో నాది కాదన్న ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున ఆందోళన
- అడ్డుకున్న పోలీసులు

ఎమ్మెల్యే కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న ఎన్టీఆర్ అభిమానులు, ఎమ్మెల్యే ఫ్లెక్సీ చించివేసిన అభిమానులు

అనంతపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త బ్యూరో

సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్‌ను అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ అసభ్యంగా దూషించినట్లు ఓ ఆడియో వైరల్ అయింది. సామాజిక మాధ్యమాలలో, టీవీ ప్రసారాలలో చెక్కర్లు కొట్టింది. జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్2 సినిమా రిలీజ్ సందర్భంగా ఒక వ్యక్తి, అనంతపురం ఎమ్మెల్యే మధ్య జరిగిన సంభాషణ ఉన్న ఆడియో వైరల్ అయ్యింది. ఆ వ్యక్తి శింగనమల మండలం నాయనవారి పల్లికి చెందిన టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు గుత్తా ధనంజయనాయుడు అని టీడీపీలో ప్రచారం జరుగుతోంది. ధనంజయ నాయుడుతో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ ఫోన్లో మాట్లాడినట్లు, ఆ ఆడియోనే వైరల్ అవుతున్నట్లు తెలుస్తోంది. వైరల్ అవుతున్న ఆ ఆడియోలో జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్-2 సినిమా ఇక్కడ ఎలా ఆడుతుందో చూస్తా..? సినిమా ఆడ కూడదు అంతే అంటూ ఎమ్మెల్యే వార్నింగ్ ఇచ్చారు. లోకేష్‌ను జూనియర్ ఎన్టీఆర్ ఇబ్బంది పెట్టారంటూ పత్రికల్లో రాయలేని భాషలో ఎమ్మెల్యే తిట్టడం గమనించదగ్గ విషయం.. సినిమాలు ఆడించాలా వద్దా అన్నది మన పరిధిలో లేదని, రాష్ట్రస్థాయిలో నిర్ణయం ఉంటుందని ఆ వ్యక్తి చెబుతున్నప్పటికీ ఎమ్మెల్యే అందుకు సంబంధించిన కూడా గద్దించిన ఆడియో వైరల్‌గా మారింది. ఆ ఆడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీనిపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ స్పందిస్తూ ఆ ఆడియో నాది కాదని, ఆడియోకు నాకు ఎలాంటి సంబంధం లేదని, నన్ను దుష్ప్రచారం చేసేందుకే ఈ ఆడియో విడుదల చేశారని, దీనిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశానని బహిరంగంగా ప్రకటన చేశారు. జూనియర్ ఎన్టీఆర్‌ను దూషిస్తూ లోకేష్‌తో పెట్టుకుంటాడా అంటూ బూతులు తిట్టిన విధంగా ఆడియోలో ఉండడం, తాను అనంతపురం ఎమ్మెల్యేగా ఉన్నానని సినిమా ఆడదని హుకుం జారీ చేసినట్లు ఉన్న ఆడియో వైరల్‌గా మారడంతో ఒక్కసారిగా ఎన్టీఆర్ అభిమానులు భగ్గుమన్నారు. అనంతపురం నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ కార్యాలయం వద్దకు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఆదివారం మధ్యాహ్నం చేరుకొని ఆందోళన చేశారు. ఎమ్మెల్యే బయటకొచ్చి జూనియర్ ఎన్టీఆర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అభిమానులు ఎమ్మెల్యే కార్యాలయం వద్ద రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఇక్కడ లేరని చెప్పినప్పటికీ ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పోలీసులు కూడా ఎమ్మెల్యే కార్యాలయం వద్దకు చేరుకొని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఉన్న ఫ్లెక్సీలు కూడా చించి వేశారు. ఈ సందర్భంగా పోలీసులు సర్ది చెప్పి అక్కడి నుంచి జూనియర్ ఎన్టీఆర్ అభిమానులను బయటికి పంపించారు.

ఎమ్మెల్యే దగ్గుపాటి వివరణ ఇలా ఉంది..

ఆ ఆడియో కాల్స్ నావి కాదు.. రాజకీయ కుట్రలో భాగంగానే చేస్తున్నారు. గత 16 నెలలుగా అర్బన్ నియోజకవర్గంలో నాపై కుట్రలు జరుగుతున్నాయి. నేను మొదటి నుంచి నందమూరి కుటుంబానికి అభిమానిని. బాలకృష్ణ, ఎన్టీఆర్ సినిమాలంటే ఇష్టంగా చూసేవాడిని, కానీ నేను జూనియర్ ఎన్టీఆర్‌ను దూషిస్తున్నట్టుగా ఆడియో కాల్స్ సృష్టించారు. అని, ఆ ఆడియో నాది కాదు అని అనంతపురం ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ ఆడియో కాల్స్ ఓ భోగస్. ఎలాంటి నిజాలు లేవు అని, దీనిపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశా అన్నారు. ఈ ఆడియో కాల్స్ వల్ల జూనియర్ అభిమానులు మనసును నచ్చుకొని ఉంటే.. నా వైపు నుంచి క్షమాపణ చెబుతున్నాను. నా ప్రమేయం లేకున్నప్పటికీ ఇందులో నా పేరు ప్రస్తావించారు కాబట్టి ఈ క్షమాపణలు చెబుతున్నాను. నారా, నందమూరి కుటుంబాలకు నేను ఎప్పటికీ విధేయుడునే అని ఆయన వివరణ ఇచ్చారు..

జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఏమంటున్నారు అంటే

అనంతపురం శాసన సభ్యుడు దగ్గుపాటి వెంకట ప్రసాద్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు డిమాండ్ చేశారు. తన కట్టె కాలే వరకు టీడీపీతోనే ఉంటానని ఎన్టీఆర్ గతంలోనే చెప్పారు అని అభిమానులు గుర్తు చేశారు. టీడీపీకి ఎప్పుడు అవసరం వచ్చినా జూనియర్ ఎన్టీఆర్ పని చేస్తానన్నారు. కానీ ఎమ్మెల్యే దగ్గుపాటి ఎందుకు అలా దూషించారో చెప్పాలి అని అభిమానులు డిమాండ్ చేశారు. మేము కూడా ఓట్లు వేసి ఉంటేనే నువ్వు ఎమ్మెల్యేవి అయ్యావ్. నాలుగు గోడల మధ్య కాదు, ఎన్టీఆర్ అభిమానుల ముందుకొచ్చి క్షమాపణ చెప్పాలి అని జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఘాటుగా స్పందించారు.

ఉగ్రవాద మద్దతుదారులపై కఠిన చర్యలు తప్పవు...!

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉగ్రవాదాన్ని అణచివేయడంలో కట్టుబిట్టం
- ధర్మవరంలో ఉగ్రవాద అనుమానితుడి అరెస్టుపై మంత్రి సత్య కుమార్ స్పందన
- ప్రశాంతతను చెడగొట్టే కుట్రలను సహించమని మంత్రి హెచ్చరిక

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం,ఆగస్టు17, (ప్రభాతవార్త)

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో ఇటీవల చోటుచేసుకున్న ఉగ్రవాద అనుమానితుల అరెస్టు ఘటనపై పత్రికల్లో వచ్చిన కథనాలను పరిశీలించి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందించారు. కేంద్ర నిఘా సంస్థల ఆధారాలు, స్థానిక పోలీసుల అప్రమత్తతతో ఈ అరెస్టులు జరిగినట్టు తెలిపారు. ఉగ్రవాద సంబంధాలున్న అనుమానితుడి అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కుట్ర కోణం ఉన్న అవకాశాన్ని విస్మరించలేమని పేర్కొంటూ, ధర్మవరంలో ప్రశాంతతను చెడగొట్టే అలజడులు సృష్టించాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్టు ఆందోళన వ్యక్తం చేశారు. ధర్మవరం శాంతియుత వాతావరణాన్ని భంగపరచే యత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉగ్రవాద మద్దతుదారులపై కఠిన చర్యలు తీసుకుంటాయని. ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, అలజడులకు తావివ్వకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు అధికారిక నిఘా సంస్థల నివేదికల ద్వారా త్వరలో వెలుగులోకి వస్తాయని. అప్పటి వరకు ఊహాగానాలకు తావివ్వకుండా , సహనంతో ఉండాలని ప్రజ్ఞలదరినీ కోరారు. అంతేకాక, ధర్మవరం ప్రజల భద్రత, సమాజంలో శాంతివాతావరణాన్ని కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన బాధ్యత అన్నారు మంత్రి యాదవ్.

వరుస వివాదాల్లో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

- నిన్న దగ్గుబాటి, ప్రభాకర్ చౌదరి మధ్య మాటల యుద్ధం
- నేడు జూనియర్ ఎన్టీఆర్ లోకేష్ ఉద్దేశించిన ఎమ్మెల్యే ఆడియో వైరల్ - అందరి చూపు అభిష్టానం పైనే...

అనంతపురం, ఆగస్టు 17, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం అర్బన్ శాసనసభ స్థానం నుంచి గత ఎన్నికల్లో మొదటి సారిగా ఎన్నికైన పారిశ్రామికవేత్త దగ్గుబాటి వెంకట ప్రసాద్ వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. మొన్న టిడిపి నేత, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరిని ఉద్దేశించి పరోక్షంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ విలేకరుల సమయం ఏర్పాటు చేసి ఆరోపణ స్పందిస్తే అదే రోజు అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి కూడా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేరు చెప్పి డైరెక్టుగా ఘాటుగా స్పందించి కడిగిపారేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక 14 నెల కాలంలో ఏదో విధంగా తనను బదనానం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాడని, కొందరి టిడిపి నాయకులు ఆత్మహత్య చేసుకున్నారని, మహిళా తాళిబొట్టులు తెంచారని, సొసైటీ భూములను కాజేశారని తదితర ఆరోపణలను తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఉద్దేశించి ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పలు ఆరోపణ లు చేశారు.. ఎమ్మెల్యే ఆరోపణలకు ప్రభాకర్ చౌదరి స్పందిస్తూ ఏడాదిన్నర కాలంలో అనంతపురం అర్బన్ లో ఎమ్మెల్యే దగ్గుబాటి పార్టీని భ్రష్టు పట్టించారని, అనంతపురం ఎమ్మెల్యే చర్యల వల్ల ఇతరు నియోజకవర్గాల్లో కూడా పార్టీకి చెడ్డ పేరు వస్తుందని, కార్యకర్తలను, ఇతరులను ఎమ్మెల్యే ఏ విధంగా బెదిరించాలన్నది నా వద్ద ఆరోపణలు ఉన్నాయని వెల్లడించారు. పార్టీకి చెడ్డ పేరు వస్తుందని నేను ఇంతవరకు చెప్పలేదని, ఇద్దరిపై వచ్చిన ఆరోపణలకు బహిరంగ చర్చకు సిద్ధమని, తేల్చుకునేందుకు సిద్ధమని ప్రభాకర్ చౌదరి సవాలు విసిరారు.. ఇద్దరి మధ్య నెలకొన్న వివాదంపై టిడిపి అధిష్టాన వర్గం ఎలా స్పందిస్తుందో అన్నది పార్టీ క్యాడర్ లో చర్చ జరుగుతోంది.. సహజంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పై గత కొన్ని నెలలుగా వివిధ ఆరోపణలు వస్తున్నాయి. ఎమ్మెల్యే వర్గీయులు కబ్జాలకు పాల్పడుతున్నారు అని, కార్యకర్తలను బెదిరిస్తున్నారు అని, స్థల వివాదాల్లో జోక్యం చేసుకుంటున్నారని, మద్యం షాపుల నిర్వహణలో దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారు అని, తదితర ఆరోపణలు బలంగా వచ్చాయి.. ఇందులో భాగంగా మద్యం మాఫియా డాన్ గా పేరున్న అనంతపురం టిడిపి నేత సుధాకర్ నాయుడు ను ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ వర్గీయులు హత్యకు ప్లాన్ చేసిన సంఘటన గతంలో చర్చనీయాంశం అయింది. ఈ విషయంలో సుధాకర్ నాయుడు జిల్లా ఎస్పీ జగదీష్ ని కూడా కలిసి ఫిర్యాదు చేశారు. పత్రికల్లో, టీవీల్లో ఈ సంఘటన వార్తలు అప్పట్లో ప్రముఖంగా వచ్చారు. ఆ సమయంలో రాయలసీమ జిల్లాల టిడిపి పరిశీలకుడు జోక్యం చేసుకొని ఎమ్మెల్యేను, సుధాకర్ నాయుడుని విజయవాడకు పిలిపించుకొని గట్టిగా మందలించారు.. ఆ సంఘటనపై పార్టీ పెద్దలు జోక్యం చేసుకోవడంతో ఆ వివాదం సమీసి పోయి టీ కప్పులో తుఫానుగా మారిపోయింది.. ఈ నేపథ్యంలో మొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మధ్య మాటల యుద్ధం జరిగింది. ఆరోపణలు, ప్రతి ఆరోపణలు చేసుకున్నారు. ఇది మర్చిపోకముందే ఆదివారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే ఆడియో వైరల్ అయ్యింది. జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్2 సినిమా ను అనంతపురంలో ఆడించే ప్రశ్నలేదని, తదితర విషయాలపై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి మరో వ్యక్తితో మాట్లాడిన ఆడియో వివాదం ఆదివారం చర్చనీయాంశమైంది. ఆ ఆడియోతో తమకు సంబంధం లేదని ఎమ్మెల్యే చేసినప్పటికీ టిడిపిలో రసవత్తల చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యవహారంపై విచారణకు ఆదేశించారు.. అనంతపురం తో పాటు మరో రెండు అసెంబ్లీ స్థానాల్లో వివాదం వివాదాలు నెలకోడంతో ముగ్గురు ఎమ్మెల్యేలపై పార్టీ విచారణకు ఆదేశించింది.

వాస్తవాలనే వార్తలుగా రాయండి

- జర్నలిస్ట్ మిత్రులకు ప్రభుత్వ విప్ కాలవ సూచన

సమావేశంలో మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం ఆగస్టు 17ప్రభాతవార్త

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఏపీయూడబ్ల్యూజే సుదీర్ఘ పోరాటం కొనసాగిస్తుందని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని ద్వామా సమావేశ మందిరంలో ఆదివారం జరిగిన ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టులకు అనేక వత్తిళ్లు, బెదిరింపులు నిత్యకృతంగా మారాయన్నారు. వార్త రాయడానికి అవసరమైన ఆధారాలను ప్రతి జర్నలిస్టు మిత్రుడు సేకరించుకున్న తర్వాతే కథనాన్ని ప్రచురించాలన్నారు. లేకపోతే లేనిపోని

మిగతా 3లో...

ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులును సన్మానిస్తున్న దృశ్యం

నిషేధిత ఉగ్రవాద గ్రూపుల్లో సభ్యత్వం కలిగిన వ్యక్తి అరెస్ట్ : జిల్లా ఎస్పీ వి.రత్న

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ వి. రత్న

శ్రీ సత్య సాయి జిల్లా, ఆగస్టు 17, ప్రభాతవార్త ప్రతినిధి

నిషేధిత ఉగ్రవాద సంస్థలతో సంబంధం ఉన్న వాట్సాప్ గ్రూపుల్లో చురుకుగా పాల్గొని, జిహాదీ సిద్ధాంతాలకు సంబంధించిన ప్రచార పుస్తకాలను ఉంచుకున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న తెలియజేశారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం ఎస్పీ మీడియా సమావేశంలో ధర్మవరం ఇంచార్జ్ డీఎస్పీ నరసింగప్ప తో కలిసి ఎందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ కు రాబడిన సమాచారం మేరకు ఈనెల 16వ తేదీన ఉదయం 05:00 గంటలకు, ధర్మవరం ఇంచార్జి డీఎస్పీ గీ.నరసింగప్ప , స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి గారితో కలిసి డి.నెం.20/511 వద్ద గల ఇంటిని రైడ్ సెర్చ్ ,తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో కొత్వాల్ నూర్ మహమ్మద్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలియజేశారు. అతను పాకిస్థాన్‌లోని బ్యాన్ చేసిన ఉగ్రవాద సంస్థల ఆధ్వర్యంలో నడుస్తున్న అనేక వాట్సాప్ గ్రూపుల్లో సభ్యత్వం కలిగి ఉన్నట్లు అంగీకరించడం జరిగిందన్నారు. ఈ గ్రూపుల్లో ఉగ్రవాద భావజాలం, దేశ వ్యతిరేక ప్రచారం, జిహాదీ ప్రేరేపణ జరుగుతున్నట్లు వెల్లడైందన్నారు. అతని వద్దనుండి ఒక మొబైల్ ఫోన్, జిహాదీ భావజాలం, ఉగ్రవాద సంస్థల ప్రచారం ఉన్న నిషేధిత సాహిత్యం గల ఒక పుస్తకాన్ని స్వాదీనం లోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు ధర్మవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్.170/2025 అండర్ సెక్షన్ 152, 196 (1)(ఏ), 196 (2) ఆర్ /డబ్ల్యూ 3(5) బి.ఎన్.ఎస్ మరియు సెక్షన్ 13, 38, 39 అన్ లా ఫుల్ ఆక్టివిటీ (ప్రివెన్షన్)యాక్ట్ 1967 ప్రకారం నమోదు చేసి, ముద్దాయిని అరెస్ట్ చేసి కదిరి కోర్టులో హాజరపరచగా జడ్జి 14 రోజులు రిమాండు కు ఆదేశించడంతో కడప సెంట్రల్ జైలుకు ముద్దాయిని తరలించడం జరిగిందన్నారు. ముద్దాయి నుండి స్వాధీనం చేసుకున్న సెల్ఫోన్ను ఫోరెన్సి క్ ల్యాబ్ కు పంపడం జరిగిందని, ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్ నివేదిక వచ్చిన తర్వాత అతని పాత్ర, ఎవరెవరితో సంబంధాలు, మరియు ఇతర ఉగ్రవాద లింకులు వివరాలను వెల్లడిస్తామని ఎస్పీ తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటు, డిఎస్పి నరసింగప్ప, టూ టౌన్ సిఐ రెడ్డప్ప పాల్గొన్నారు.

కందిపప్పుకు రెక్కలు

- అస్తవ్యస్తంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సరుకుల పంపిణీ

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 17, ప్రభాతవార్త

అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న కందిపప్పుకు రెక్కలు వచ్చి మాయమైన సంఘటన ఓడిసి మండలంలో జరుగుతోంది. ప్రతి నెలా అంగన్‌వాడీ కేంద్రాలకు అందిచాల్సిన సరుకుల పంపిణీ అస్తవ్యస్తంగా మారిందని గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదని అంగవాడీలు తమ ఆవేదన వ్యక్త్ం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా 104 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు, ప్రీ స్కూల్‌కు వచ్చే చిన్నారులకు వంట వండి వారించాల్సి ఉంది. ప్రతి నెలా ఎంఎల్ఎస్ పాయింట్ నుండి బియ్యం, కందిపప్పు, ఆయిల్‌ను రేషన్ దుకాణాల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా జరుగుతోంది. గత కొన్ని నెలలుగా బియ్యం పంపిణీ సక్రమంగా జరుగుతున్నా ఆయిల్, కందిపప్పులో తీవ్ర కోత విధిస్తున్నట్లు తెలిసింది. అయితే కొన్ని రేషన్ డిపోల్లో అరకొరగా సరుకులు అందిస్తూ చేతులు దులుపుకుంటున్నట్లు అంగన్వాడీలు బహిరంగంగా తమ గోడును వ్యక్తం చేస్తున్నారు. మరో రేషన్ షాపులో ఈపోష్ మెషిన్‌లో కందిపప్పు వచ్చినట్లు చూపిస్తున్నా, ఆర్వోలో కందిపప్పు సరఫరా జరిగినట్లు కనబడుతున్నా మాకు ఎంఎల్ఎస్ పాయింట్ నుండి కందిపప్పు రాలేదని మేము ఏమీ చేయలేమని చేతులేత్తేసినట్లు తెలిసింది. పర్యవేక్షించాల్సిన అధికారులు అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నట్లు తెలిసింది. ఉన్నత అధికారులు సెంటర్‌ల తనిఖీకి వచ్చినప్పుడు స్టాక్ రిజిష్టరులో నమోదు ప్రకారం ఖచ్చితంగా లెక్కలు చెప్పాల్సి ఉందంటున్నారు అంగన్‌వాడీలు. ఈ విషయమై సిఎస్‌డిటి విజయలక్ష్మిని వివరణ కోరగా అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న సరుకుల్లో గతంలో బయోమెట్రిక్ నమోదు చేయకుండా సరకులు తీసుకువెళ్లారని బఫర్ కొరత ఎమైనాఉందోమోనన్నారు. ఎంఎల్ఎస్ పాయంట్‌కు వెళ్లి పరిశీలించి అంగన్‌వాడీ కేంద్రాలకు సక్రమంగా సరుకులు సరఫరా జరిగేలా చూస్తామన్నారు.



AP STATE CIVIL SUPPLIES CORPORATION LTD

District : Sri Satya Sai PUTTAPARTHI | Mandal : Obuladevaracheruvu

ICDS RO

RO NO and Date: RO/ICDS/566/1246002/2025/08/I/F 17-07-2025

Month of Allotment: August 2025

FPS ID: 155304602617

SHOP NO.: 1246002

MLS Point: 2822044(O.D.CHERUVU)

S. No.	AWC ID	Palm Oil(In Pkts)	Fortified Rice(In Qtl)	PDS RG Dal Pkt(In Pkts)	P oil half ltr(In Pkt)	F Rice 3 Kg Pkt(In PKTS)
1	1207195	4.000	0.530	17.000	17.000	17.000
2	1207352	1.000	0.040	2.000	2.000	2.000
3	12072170	0.000	0.000	5.000	0.000	0.000
4	1207217	2.000	0.230	9.000	9.000	9.000
5	12071950	0.000	0.000	12.000	0.000	0.000
6	12073520	0.000	0.000	1.000	0.000	0.000
Total		7.000	0.800	46.000	28.000	28.000
OB		0.000	0.000	65.000	0.000	0.000
Allotment		7.000	0.800	0.000	28.000	28.000
RO		7.000	0.800	0.000	28.000	28.000

ఎంఎల్ఎస్ పాయింట్ రేషన్ డిపోకు ఇచ్చిన ఆర్వో ప్రతి

పెద్దారెడ్డి రాక..తాడిపత్రిలో కాక..!

- జేసీకి, కేతిరెడ్డికి పోలీసులు నచ్చ చెప్పే ప్రయత్నం
- ఇరువురూ అమీతుమీకే సిద్ధం..పరిస్థితి ఉత్కంఠం

నేడు తాడిపత్రికి వచ్చే ప్రయత్నంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి, ఆగస్టు 17, ప్రభాతవార్త

తాడిపత్రిలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ఎన్నో ప్రయత్నాల తర్వాత హైకోర్టు ఆదేశాలు,పోలీసు బలగాల మధ్య సోమవారం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వచ్చేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక పక్క ఆరు నూరైనా కేతిరెడ్డి పెద్దారెడ్డిని తాడిపత్రిలో అడుగు పెట్ట నిచ్చేదే లేదంటూ జేసీ ప్రభాకర్‌రెడ్డి, మరో పక్క ఈ సారి ఎలాగైనా తాడిపత్రిలో అడుగు పెట్టాలని కేతిరెడ్డి పెద్దారెడ్డి పట్టు పట్టడం ఉత్కంఠతకు దారి తీస్తోంది. 14 నెలలుగా పలుమార్లు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి రావాలని ప్రయత్నించడం, జేసీ వర్గం అడ్డుకునే ప్రయత్నం చేయడం, పోలీసులు పెద్దారెడ్డిని అడ్డుకోవడం, ఆయన ప్రయత్నం విఫలమవడం పరిపాటిగా మారింది. దీంతో పెద్దారెడ్డి హైకోర్టును ఆశ్రయించడం,పోలీసులు శాంతి భద్రతలను కారణాలుగా చూపుతూ కోర్టులో అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేయడం కూడా రివాజుగా మారింది. దీంతో పెద్దారెడ్డి పోలీసులపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ కేసు ఫైల్ చేయడంతో ఈ నెల 18న పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి కాని పెద్దారెడ్డిని తాడిపత్రిలో ప్రవేశించడానికి అనుమతించాలని హైకోర్టు ఆదేశించింది. ఫలితంగా సోమవారం ఉదయం పెద్దారెడ్డి అయిదు వాహనాల్లో తాడిపత్రికి వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. తాడిపత్రిలోని ఆయన ఇంటి వద్ద 60 మంది అనుచరులు కాని, కార్యకర్తలు కాని ఉండేలా హైకోర్టు అనుమతిచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఒక్క సారి ఎలాగైనా పట్టు సడలించమని జేసీ ప్రభాకర్‌రెడ్డిని, ఈ ఒక్కసారి వాయిదా వేసుకోమని కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు ఆదివారం నచ్చచెప్పే ప్రయత్నం చేశారు.అయితే ఇరువురూ ససేమిరా అనడంతో పోలీసులు బందోబస్తు పనుల్లో నిమగ్నమయ్యారు. పెద్దారెడ్డి రాకను జేసీ వర్గం అడ్డుకునే ప్రయత్నాలు చేయనుందనే సమాచారంతో ఉన్నతాధికారులు పోలీసులను పెద్ద ఎత్తున మొహరించనున్నారు. తాడిపత్రి పోలీసు సబ్‌డివిజనల్ అధికారి ఏఎస్పీ రోహిత్ కుమార్‌చౌదరి ఆధ్వర్యంలో సబ్‌డివిజన్‌లోని నలుగురు సీఐలు, అయిదుగురు ఎస్సైలతో పాటు వీఆర్‌లో ఉన్న నలుగురు సీఐలు, ఇద్దరు ఎస్సైలు, ఇద్దరు జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వు ఇన్‌స్పెక్టర్లు, నలుగురు ఆర్మ్‌డ్ రిజర్వు ఎస్సైలు కాక మరో 23 మంది ఎస్సైలు, 110 మంది ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్లు, 161 మంది కానిస్టేబుళ్లు, 30 మంది మహిళా కానిస్టేబుళ్లు, 90 మంది హోమ్ గార్డులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. హైకోర్టు ఆదేశాలు, ఇద్దరు ప్రత్యర్థుల పట్టింపు, భారీగా పోలీసుల మొహరింపు వెరసి పెద్దారెడ్డి రాక తాడిపత్రిలో కాక పుట్టిస్తోందని చెప్పవచ్చు.

కేతిరెడ్డి పెద్దారెడ్డి రాకకు భారీగా బందోబస్తు రానున్న పోలీసులు

ఒకే వార్డెన్‌కు మూడు హాస్టల్స్ బాధ్యతలు...!

- చాలా మంది వార్డెన్లకు రెండు హాస్టల్స్
- అదనపు బాధ్యతలతో పెరిగిన పని ఒత్తిడి
- ఇది ఎస్సీ, బీసీ వెల్ఫేర్స్‌లోని పరిస్థితి
- డివిజన్ అధికారులకు కూడా అదనపు బాధ్యతలు
- తెలిసినా పట్టించుకోని రాష్ట్ర ఉన్నతాధికారులు
- హాస్టల్ లేక ఖాళీగా ఉన్న వార్డెన్‌కు జీతాలు

మూతపడిన గుత్తి ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్

తాడిపత్రి ఇంటిగ్రేటేడ్ హాస్టల్

**అనంత

వధూవరులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి.హిరెహాళ్ ఆగస్టు 17 ప్రభాతవార్త

నూతన దంపతులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆదివారం అయన రాయదుర్గం పట్టణం లో జరిగిన వివాహ కార్యక్రమాలకు ఆ సంక్షేమ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు, మిత్రులతో కలసి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులకు తమ ఆశీస్సులు తెలిపారు. గురునాథ, వసంతమ్మ దంపతుల ఆహ్వానం మేరకు రాయదుర్గం పట్టణంలోని వరసిద్ధవినాయక బృందావనం కళ్యాణ మండపంలో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు రమేష్, సంజన లను ఆశీర్వదించారు. అనంతరం లక్ష్మీదేవి ఆహ్వానం మేరకు రాయదుర్గం మండలం 74 ఊడేగోళం వద్ద ఉన్న శ్రీ మద్దామేశ్వర స్వామి కళ్యాణమండపం లో జరిగిన రఘునందన, స్వాతిల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను దీవించారు. ఈ నేపథ్యంలో ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్ధలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్ల బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్ మిత్రులు న్యాయవాదులు సూర్యజాన్సన్, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్ పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

సీనియర్ పాత్రికేయులను సన్మానించిన ఏపీయూడబ్ల్యూజే

కనేకల్లు ఆగస్టు 17 ప్రభాతవార్త

సీనియర్ విలేఖరి గోవర్ధన్ ని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కాలువ

ఏపీ యూడబ్ల్యూజే 69వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా రాయదుర్గ పట్టణంలో సీనియర్ పాత్రికేయులకు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కనేకల్ మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయులు కోరి గోవర్ధన్ నీ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ గౌరవాధ్యక్షులు భోగేశ్వర రెడ్డి చలపతి సెలవా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చాలా ఏండ్లుగా పాత్రికేయ రంగంలో సేవలందించిన కోరి గోవర్ధన కి మెమెంటో అందించారు అనంతరం పాత్రికేయ పిల్లలకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనది రిస్క్ తో కూడినది నేటి సమాజంలో విలువలు మరియు ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా నిలబడి తమ వంతు సేవలందించిన జర్నలిస్టులకు అండగా ఉంటామన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో విలేకరులను ఆనగ తొక్కి తెలుగుదేశం ఆయాంలో విలేకరుల అమలు చేస్తున్న ఇన్సూరెన్స్ వివిధ పథకాలను రద్దు చేసిందన్నారు. నిలిపివేసిన సంక్షేమ పథకాలన్నీ ఏపీ డబ్ల్యూ పెద్దలతో కానీ సీఎం చంద్రబాబు నాయుడుతో కానీ సంప్రదింపులు జరిపి జర్నలిస్టులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కనేకల్ జర్నలిస్టులు శోభన్ బాబు రాప ప్రకాష్ అయూబ్ అబ్దుల్ రావు ఉదయ్ కుమార్ సలీం మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

తండ్రి జ్ఞాపకార్థంగా పెన్షన్ భవన్ కు రూ.5వేలు వితరణ

కళ్యాణదుర్గం, ఆగస్టు 17 ప్రభాతవార్త :

పెన్షనర్ల సంక్షేమానికి ఆర్థిక వితరణ చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పెన్షన్ భవన్‌కు తన తండ్రి రామన్న జ్ఞాపకార్థంగా తనయుడు వరదరాజులు రూ.5వేలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా పెన్షన్ భవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు మల్లికార్జున ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామిల సమక్షంలో ఆర్థిక వితరణను అందజేశారు. ఈ సందర్భంగా తండ్రి జ్ఞాపకార్థంగా విరాళం అందజేసిన వరదరాజులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాండురంగ, అంపన్న, భగవాన్దాస్, కృష్ణమూర్తి, చెన్నప్ప,ఇస్మాయిల్, నరసింహులు,గంగన్న, విజయ్ కుమార్, ప్రసాద్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి బిక్కి రామలక్ష్మి గోవిందప్ప

కళ్యాణదుర్గం, ఆగస్టు 17 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో వాల్మీకి కళ్యాణ మండపంలో అక్కమ్మ వెంకటేశులు కూతురు వసంత వెడ్స్ తరుణ్, అలాగే కోటలోని శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయం నందు పరమట చంద్ర, వన్నూరమ్మ కుమారుడు గణేష్ వెడ్స్ వనజ పెళ్లిళ్లకి వెళ్లి నూతన దంపతులను మాజీ మున్సిపల్ చైర్మన్, రాష్ట్ర మహిళా కార్యనిర్వహక కార్యదర్శి బిక్కి రామలక్ష్మి గోవిందప్ప ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు వన్నూరుస్వామి, గోపాల్,నాగరాజు, పూజారి మహేష్,సూగేపల్లి, తలారి రమేష్, బసవరాజు, ఎర్రగుడి వెంకటేశులు, పూజారి నరేష్, పొగాకుల మోహన్, పాల్గొన్నారు.

ఈనెల 23న తిరుపతిలోజర్మన్ నర్సింగ్ ఆఫ్ లైన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభం

కొత్తచెరువు ఆగస్టు 17 ప్రభాతవార్త.

సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మరియు ఎండి సీఈవో ఏపీ ఎస్ ఎస్ డి సి ఆదేశాల మేరకు నెల్లూరు తో కలుపుకొని రాయలసీమ జోన్ లో ఈనెల 23వ తేదీ న తిరుపతి జిల్లాలో జర్మన్ నర్సింగ్ ఆఫ్ లైన్ శిక్షణ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ప్రిన్సిపల్ సెక్రెటరీ ,సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ , ఎండి సీఈవో, ఏపీ ఎస్ ఎస్ డి సి సమక్షంలో కార్యక్రమం ప్రారంభించబడుతుందని సత్యసాయి జిల్లా ఇంచార్జ్ డి ఎస్ డబ్ల్యూ రెడ్డి బాలాజీ ఓ ప్రకటనలో తెలిపారు ఈ శిక్షణ కోర్సు కు అప్లై చేసుకోవడానికి ఈనెల 22వ తేదీ వరకు గడువు పొడిగించడం జరిగింది మన రీజినల్ లో ఉన్న అన్ని జిల్లాల్లో ఎస్సీ మరియు ఎస్టీ మహిళలకు సమాచారం చేరవేసి యుద్ధ ప్రతిపాదన మొబిలైజేషన్ సంబంధించి సహాయ సహకారాలు అందించవలసినదిగా కోరడమైనది.

మరో ఇల్లు దోపిడి

హిందూపురం ఆగస్టు 17 ప్రభాతవార్త

బీరువా పగలగొట్టిన దృశ్యం

హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరో ఇల్లు దోపిడీ జరిగింది. శనివారం అర్ధరాత్రి దాటాక టీచర్స్ కాలనీ లో మహబూబ్ భాష అనే వ్యక్తికి చెందిన ఇంటికి రావణుడు తాళాలు వేసి ఉన్న విషయాన్ని గుర్తించిన దుండగులు దొంగతనానికి ఎంచుకున్నారు. తలుపులకు, గేట్లకు ఐదు చోట్ల డోర్ లాక్ లు ఉన్నప్పటికీ వాటన్నింటినీ విరగొట్టి లోపలికి ప్రవేశించారు. బీరువా తలుపులు పగలగొట్టి 2 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. ఉదయం ఈ సంఘటన తెలుసుకుని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

కనగానపల్లి ఆగస్టు 17 ప్రభాతవార్త

మండలంలోని తూముచెర్ల గ్రామానికి చెందిన రైతు బోయ బంది అక్కులప్ప 60 సం. విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. గ్రామస్తుల, పోలీసుల సమాచారం మేరకు మృతుడు మధ్యాహ్నం తన తోటలో వరి నాట్లకు నీళ్లు పెట్టడానికి వెళ్లి స్టాటర్ లో ఫ్యూజులు వేస్తుండగా ప్రమాదవశాస్తూ విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే చనిపోయాడు. మృతునికి భార్య నరసమ్మ, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

చర్చిలో బైబిల్లు పంపిణీ

కంబదూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త

బైబిల్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

గ్రేస్ మినిస్ట్రీస్, రెవరెండ్ పాస్టర్ జాషువా సహకారంతో బెరాక చర్చి ఆధ్వర్యంలో కంబదూరు సి అండ్ ఐ జీ మిషన్ చర్చిలోని 20 మంది సభ్యులకు ఆదివారం బైబిల్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బెరాక చర్చి సభ్యులు మాట్లాడుతూ క్రైస్తవులకు క్రీస్తు జీవితాన్ని తెలియజేయాలని ఉద్దేశంతో బైబిల్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సి అండ్ ఐజీ చర్చ్ సెక్రటరీ దినకర్, ట్రేజరర్ జాన్ శాస్త్రి, జాయింట్ ట్రెజరర్ పౌలు, జాకోబ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

గుత్తి, ఆగస్టు 17 ప్రభాతవార్త

మాజీ ఎంఎల్‌సి గేయానంద్ మాట్లాడుతున్న దృశ్యం

నేటి సమాజంలో ప్రతి ఒక్కరితో పాటు ముఖ్యంగా యువత లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని జెవివి రాష్ట్ర నాయకులు, మాజీ ఎంఎల్‌సి డాక్టర్ గేయానంద్, డాక్టర్ రంగన్న, డాక్టర్ తరిమెల అమర్నాథ్‌రెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, జెవివి జిల్లా కార్యదర్శి లక్ష్మినారాయణ, తదితరులు పేర్కొన్నారు. స్థానిక పద్మవాణి హైస్కూల్‌లో ఆదివారం జనవిజ్ఞానవేదిక 18వ జిల్లా స్థాయి మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌సర్కిల్ నుండి గాంధీచౌక్ మీదుగా ఉన్నత పాఠశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, ప్రగతికి అవరోధంగా వున్న మూఢనమ్మకాలను ప్రజల్లో పారద్రోలాలని పిలుపునిచ్చారు. పలువురు రాజకీయ నాయకులు ప్రజల్లో సనాతన ధర్మం పేరుతో మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారి పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని పేర్కొన్నారు. రాబోయే తరాలలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించే విధంగా జనవిజ్ఞానవేదిక కృషి చేస్తుందని పేర్కొన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ లైసెన్స్ రెన్యువల్ చేయాలని సమావేశం తీర్మానించింది. అనంతరం ప్రసాద్ ఆధ్వర్యంలో మ్యాజిక్ ప్రదర్శన గావించారు. తదుపరి నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటరామిరెడ్డి, శ్రీధర్‌గౌడ్, సాకే భాస్కర్, సత్యనారాయణ, రామాంజనేయులు, ఆదిశేషు, రంగనాథ్, దేశాయి నాగరాజ్, సత్యానందం, మండల అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్, పాఠశాల కరస్పాండెంట్ బాబా ఫక్రుద్దీన్, పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

వాస్తవాలను వక్రీకరించడం సమంజసం కాదు మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తి టౌన్, ఆగస్టు 17, ప్రభాతవార్త

పుట్టపర్తి కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జయంతోత్సవంలో తనతో పాటు పుట్టపర్తి పట్టణ బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇతర కులాలు పాల్గొనడం ఓ దినపత్రికకు మాత్రమే నేరంగా కనిపిస్తోంది, ఆ పత్రికలో తనపై వచ్చిన వార్తలు ఎలాంటి వాస్తవాలు లేవని వాస్తవాలను వక్రీకరించడం సమంజసం కాదని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జయంతోత్సవాల సందర్భంగా జిల్లా బీసీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు నాకు ఇచ్చిన సీట్లో మాత్రమే కూర్చున్నానన్నారు. కలెక్టర్ గారి కుర్చీ కూడా నా పక్కనే ఖాళీగా ఉందని ఆ కుర్చీలో ఎవరు కూడా కూర్చోలేదన్నారు. కలెక్టర్ గారి కుర్చీకి ఎంతో గౌరవ స్థానం ఉందని ఆ పత్రికకు తెలియదేమో కానీ మాకు మాత్రం కనీస విలువలు ఉన్నాయన్నారు. 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను, ఇలా జిల్లా ఉన్నతాధికారి కుర్చీలో కూర్చున్నానని ప్రజలను తప్పుదోవ పట్టించడం ఆ పత్రికకు సమంజసం కాదని హితవుపలికారు. నోట్: ఈ వార్తకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఫోటో వాడుకోగలరు.

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

చిలమత్తూరు, ఆగస్టు 17 ప్రభాతవార్త



ఉరి వేసుకున్న ఆనంద్ సర్ధార్

చిలమత్తూరు మండలం యాగ్నిశెట్టిపల్లి గ్రామ సమీపంలోని ఓ కోళ్ల ఫారంలో ఆనంద్ సర్ధార్ అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. జార్ఖండ్‌కు చెందిన ఆనంద్ సర్ధార్ (కూలి) తన భార్యతో జరిగిన కలహాల నేపథ్యంలో మనస్థాపం చెంది ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అదే కోళ్ల ఫారంలో పనిచేసే డ్రైవర్ ఈ సంఘటన గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా ఆంజనేయ స్వామి రథోత్సవం

రాయదుర్గం ఆగస్టు 17 ప్రభాతవార్త

నేమకల్లు ఆంజనేయస్వామి రథోత్సవంలో పాల్గొన్న శాసనసభ్యులు కాలవ.

బొమ్మనహాల్ మండలం నేమకల్లులో సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవంలో శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఆలయ పూజారులు, కమిటీ సభ్యులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. వేదపండితులు గా అలంకరించిన స్వామివారి ఉత్సవ విగ్రహాలను రథంలో ఊరేగించారు. భక్తాదులు, సభ్యులతో కలసి స్వామివారి ఊరేగింపులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రాయదుర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరెడ్డి, గ్రామస్తులు, టీడీపీ నేతలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా సీనియర్ జర్నలిస్ట్ తలారి మల్లయ్యకు సన్మానం

డి.హీరేహాళ్ ఆగస్టు 17 ప్రభాతవార్త,

ఎమ్మెల్యే చేతుల మీదుగా సీనియర్ జర్నలిస్టు తలారి మల్లయ్యకు సన్మానం. ఆదివారం పట్టణంలోని అనంతపూర్ రోడ్డు నందు గల కీర్తిశేషులు కేరే జగదీష్ స్మారక ప్రాంగణం(ద్వామా హాల్) నందు అధ్యక్షులు కమలాక్షుడు, ప్రధాన కార్యదర్శి గురు రాఘవేంద్ర ప్రసాద్, సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ఏపీయూబ్ల్యూజే 69 వ ఆవిర్భావ దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, కార్యదర్శి షేక్ అయూబ్, జిల్లా పెద్దలు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని డి. హీరెహాల్ మండలంలో పలు ప్రధాన పత్రికల యందు గత 20 సంవత్సరాలు తన జీవితాన్ని జర్నలిస్ట్ కు అంకితం చేసిన సీనియర్ జర్నలిస్టుగా తలారి మల్లయ్యను గుర్తించి ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలో సాటి జర్నలిస్ట్ లకు అండగా ఉంటూ, ప్రభుత్వానికి, ప్రజలకు వారదిగా ఉంటూ మండలంలో నిజాన్ని నిక్కచ్చిగా పత్రిక యందు ప్రచురిస్తూ నిరంతరం ప్రజలకు అండగా ఉంటూ ప్రజల్లో తనకంటూ ఓ గుర్తింపును తెచ్చుకున్నాడని మండల విలేకరులు ఆయనకు అభినందనలు తెలియజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలం లో జరుగుతున్న వాటిని ప్రజలకు, ప్రభుత్వానికి నిజాన్ని నిర్భయంగా వ్రాసి ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉంటూ ప్రజలకు ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ ప్రజా వ్యతిరేక పనితీరుపై అధికారులను, ప్రజా ప్రతినిధులను ప్రశ్నిస్తూ సేవలను అందించినందుకు గాను నేడు నన్ను గుర్తించి ఈ పునస్కారం దక్కిందని అన్నారు. ఇక నుండి అహర్నిశలు ప్రజాసేవ కొరకై పాటుపడతానన్నారు. కావున ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా నేను అంటూ సాటి జర్నలిస్టులకు ప్రజాప్రతినిధుల ద్వారా అధికారుల ద్వారా ఎటువంటి సమస్య ఏర్పడిన ముందుండి తోటి జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతానని అన్నారు. కావున జర్నలిస్ట్ లకు ఎల్లవేళలా అందుబాటులో వారిపట్ల నిర్లక్ష్యం వీడనని వారికి ఆత్మీయ బంధువుగా ఉంటా. కావున జర్నలిస్ట్ లకు అండగా ఉంటూ తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

సీపీఐ జిల్లా నూతన నాయకత్వాన్ని సన్మానించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

-విద్యార్థి ఉద్యమాల నుండి పార్టీ నాయకత్వ స్థాయికి చేరారని హర్షం



సీపీఐ జిల్లా నూతన కార్యదర్శి పి.నారాయణస్వామి, సహాయ కార్యదర్శి సి.మల్లికార్జునను సన్మానించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఉరవకొండ, ఆగస్టు 17 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నూతన జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జునను ఏఐఎస్ఎఫ్ నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో ఆదివారం జరిగిన దివంగత కామ్రేడ్ ఎస్.శివన్న సంస్మరణ సభకు వారు హాజరుకాగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి తగ్గపర్తి చందు బృందం వారికి శాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ పి.నారాయణస్వామి, సి.మల్లికార్జున విద్యార్థి ఉద్యమాల నుండి అంచలంచెలుగా ఎదుగుతూ నేడు పార్టీ నాయకత్వ బాధ్యతలు స్వీకరించడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కేశవరెడ్డి, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు రాజు, రాజేష్, లాలుస్వామి, ప్రమోద్, ఎల్లప్ప, కార్తీక్, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

విశేష పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ దృశ్యం

అమరాపురం ఆగస్టు 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని తమ్మడేపల్లి గొల్లహట్టిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని విశేష పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ దైవకార్యాల ద్వారా గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రతి ఏడాది శ్రీకృష్ణ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ మాజీజెడ్పిటిసినరసింహమూర్తి, శివరుద్రప్ప, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, హనుమంతరాయ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన ప్రముఖులకుశ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు శివలింగప్ప, ఉపాధ్యక్షుడు మల్లికార్జున ల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు శ్రీకృష్ణ జయంతి సందర్భంగా స్వామివారికి విశేష పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు చిత్రశేఖర్, ఆర్ సి చిత్తన్న, బికే చిత్తన్న, మహలింగప్ప,దొడ్డయ్య, కె. ఆర్.గోవింద్, కాంతరాజు, హరి, హేమంత్, పి.శివన్న, కాంతరాజు, రవి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉరవకొండ మేజర్ పంచాయతీ సాధారణ సమావేశం

-పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్

ఉరవకొండ, ఆగస్టు 17 ప్రభాతవార్త

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం ఈనెల 18వ తేదీన సోమవారం ఉదయం 11 గంటలకు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి ఏ.గౌస్‌సాహెబ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి వార్డు సభ్యులందరూ తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

బాలిక అదృశ్యం

కొత్తచెరువు ఆగస్టు 17 ప్రభాతవార్త.

దివ్యశ్రీ ఫైల్ ఫోటో.

కొత్తచెరువు గ్రామంలో పెద్దమ్మ స్వామి గుడి వీధిలో నివాసముండే నూలు సావిత్రమ్మ, వయస్సు 45 సంవత్సరాలు,భర్త లేట్ చంద్రశేఖర్ యొక్క మూడవ కుమార్తె అయిన దివ్యశ్రీ, వయసు 17 సంవత్సరాలు, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం శ్రీ సాయి బాలాజీ జూనియర్ కాలేజ్ మామిళ్ళకుంట నందు చదువుకుంటున్నది జూలై 29వ తేదీ వారి సమీప బంధువైన బీసీ కాలనీ నివాసం ఉంటున్న అరవింద్ మరియు అరుణ అనే వారి ఇంట్లో ఉండి ఆగస్టు 9వ తేదీ వారి ఇంటి నుంచి ఎక్కడికో వెళ్లిపోయిందని అందుకు కారణం ఆమె బంధువుల అరవింద్ అతని భార్య అరుణ నే కారణమని కొత్తచెరువు సిఐ జిఎం శంకర్ కి ఫిర్యాదు చేశారు వారి ఫిర్యాదు మేరకు అమ్మాయి యొక్క ఆచూకీ ఎవరికైనా తెలిసినచో దయచేసి మాకు తెలియజేయవలసిందిగా పోలీస్ లు తెలపారు.

వలస లో స్త్రీ శక్తి కార్యక్రమం ప్రారంభం

ప్రారంభిస్తున్న దృశ్యం

అమరాపురం ఆగస్టు 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని వలస గ్రామం నందు స్థానిక తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు ఆర్టీసీ బస్సుకు పూలతో అలంకరణ చేసి స్త్రీ శక్తి పథకం సంబరాలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మాజీ టిడిపి మండలకన్వీనర్ శివ రుద్రప్ప,టిడిపి పంచాయతీ కన్వీనర్ బిఎస్ నాగరాజు,మాజీ సర్పంచ్ డీలర్ రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, దివాకర్ రెడ్డి లతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంజన్,కుమార్ ,పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి అగ్రహారం వరకుమహిళలు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అమరాపురం,మడకశిరకు వెళ్లే కార్యక్రమాన్ని కూటమి నాయకులుప్రారంభించి స్వీట్లు పంచారు. అదేవిధంగా చంద్రబాబు సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం మహిళలకు ఎంతో ఉపయోగకరమన్నారు.



రాయదుర్గంలో ఆదివారం జరిగిన ఏపీయూడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవం దృశ్యాలు .. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొని పలువురు సీనియర్ జర్నలిస్టులను సన్మానించడం, జర్నలిస్టుల పిల్లలకు పుస్తకాలు పంపిణీ, బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం లాంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

03ATP17_03ATP17.qxd 17-08-2025 PM 10:23 Page 1

ఆర్డీటీపై ఢిల్లీ పర్యటన చర్చలు బహిర్గతపరచాలి

- ఎఫ్‌సిఆర్‌ఏ కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేద్దాం.. సాకే హరి

ఫాదర్ విన్సెంట్ పెర్రర్ విగ్రహం వద్ద విలేకర్లతో మాట్లాడుతున్న సాకే హరి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త

ఆర్డీటీని పరిరక్షించడానికి ఢిల్లీలో జరిగిన చర్చలు వెంటనే బహిర్గతపరచాలని ఆర్డీటీ పరి రక్షణ జేఏసీ కన్వీనర్ సాకే హరి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందున్న ఫాదర్ విన్సెంట్ పెర్రర్ విగ్రహానికి ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ ఆధ్వర్యంలో నివాళులర్పించి అక్కడే సాకే హరి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి విదేశీ నిధులు రాకుండా అడ్డుకోవడం చాల అన్యయమని అన్ని వర్గాల ప్రజలు పోరాటాలు చేస్తున్నారని దీనిపై ఎంపీ, ఎమ్మెల్యేలు ఢిల్లీ పెద్దలతో మాట్లాడి ఆర్డీటీని కాపాడుతామని ఢిల్లీకి వెళ్లారని కేంద్రమంత్రి అమిత్‌షాతో కలిసి ఆర్డీటీపై చర్చలు జరిపిన విషయాలు ఏమాత్రం బయటకు బహిర్గత పరచకపోవడం అనేక అనుమానకు తావిస్తోందన్నారు. ఎంపి, ఎమ్మెల్యేలు ఆర్డీటీ రక్షించ డానికే ఢిల్లీ కేంద్ర మంత్రిని కలిసినట్లు సోషల్ మీడియా పత్రికల్లో ఆర్భాటంగా ప్రచారం జరిగిందని ప్రజా ప్రతినిధులు మాత్రం చర్చల వాస్తవాలను జిల్లా ప్రజలకు ఎందుకు తెలపలేకపోతున్నారో అర్థం కాలేదన్నారు. వీరి మౌనం చూస్తుంటే ఆర్డీటీ ఉంటుందా ఉండదా..? అన్న రీతిలో అనేక అనుమానాలు రేకెత్తిస్తోందన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు చుట్టము చూపుగా పోయొచ్చారా లేక ఆర్డీటీ కాపాడుకోవడమే లక్ష్యంగా పోయారా..? అన్న సందేహం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా ఎంపీ, ఎమ్మెల్యేలు ఆర్డీటీపై ఢిల్లీ పర్యటన చర్చలు జిల్లా ప్రజలకు తెలిసే విధంగా బహిర్గత పరచాలన్నారు.లేదంటే ఎంపీ, ఎమ్మెల్యేల ఇళ్ల వద్దకు వచ్చి అడగాల్సి వస్తుందన్నారు.ఆర్డీటీ పరి రక్షించుకోవడానికి పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఆర్డీటీ పరి రక్షణ జేఏసీ నాయకులు కేపీ రాజు, సుగమంచి శ్రీనివాసులు, ఆనంద్ రాజ్, కేవి సుందరం, రామకృష్ణ, సాకే సుధాకర్, నరసింహులు, గణేష్, నరేంద్ర, శ్రీధర్, నరసయ్య తదితరలు పాల్గొన్నారు.

వాస్తవాలనే వార్తలుగా రాయండి

మొదటిపేజీ తరువాయి...

న్యాయపరమైన చిక్కుల్లో ఇరుక్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. నేటి సమాజంలో నిజమైన వార్తను సమాజం దృష్టికి తీసుకెళ్లడం అంత తేలికైన పని కాదన్నారు. యాజమాన్యాల వైఖరి కూడా అందుకు ఓ కారణమని పేర్కొన్నారు. నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురించినప్పటికీ పాఠకులు పూర్తిగా విశ్వాసంలోకి తీసుకొనే పరిస్థితి లేదన్నారు. ఈ పరిస్థితుల్లో జర్నలిజం వృత్తి ఓ సవాలుగా మారిందన్నారు. విలువలతో కూడిన జర్నలిజాన్నీ పలువురు జర్నలిస్టులు నేటికీ పాటిస్తున్నారన్నారు. తాను కూడా 14 ఏళ్ల పాటు జర్నలిజం వృత్తిలో కొనసాగానని గుర్తు చేసుకున్నారు. ఆధారాలను తీసుకున్న తర్వాతే కథనాలు ఇచ్చామన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ల మంజూరు, ఇన్సూరెన్స్ ఏర్పాటు, పక్క గృహాల మంజూరు తదితర సమస్యలను జర్నలిస్ట్ యూనియన్లు ప్రముఖంగా ప్రతిపాదిస్తున్నాయన్నారు. జర్నలిస్టులుగా 30 నుండీ 35 సంవత్సరాల సేవలందించిన జర్నలిస్టులకు ఆర్థిక చేయూత అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తప్పక తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. గత టిడిపి పాలనలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టిన కొన్ని కార్యక్రమాలు ముఖ్యంగా 100 కోట్ల బడ్జెట్తో చేపట్టిన పక్కా గృహాల నిర్మాణం ఇతరత్రా అంశాలు వైకాపా పాలనలో పూర్తిగా ఆగిపోయాయన్నారు. కూటమి ప్రభుత్వంలో తిరిగి వాటిని కొనసాగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఏపీయూడబ్ల్యూజే నాయకులు ప్రవీణ్, భోగేశ్వర్ రెడ్డి, అయూబ్ కమలాక్షుడు, గురుప్రసాద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఒకే వార్డెన్‌కు మూడు హాస్టల్స్ బాధ్యతలు...!

మొదటిపేజీ తరువాయి...

అనంతపురం జిల్లా ఎస్సీ-51, బీసీ-55 హాస్టల్స్ ఉన్నాయి. తాడిపత్రి ఏఎస్‌డబ్ల్యూవో పరిధిలో చుక్కలూరు ఎస్సీ హాస్టల్ వార్డెన్ గురుప్రసాద్‌కు అదనంగా తాడిపత్రిలో ఒకే కాంపౌండ్‌లో ఉన్న మరో రెండు హాస్టల్స్ (ఇంటి గ్రేటెడ్) బాధ్యతలు కూడా అప్పగించారు. అదే విధంగా ఇంకా చాలా మంది ఎస్సీ, బీసీ హాస్టల్స్ వార్డెన్లు కూడా అదనంగా మరొక హాస్టల్స్ బాధ్యతలు కూడా అప్పగించారు. ఒక రోజు రెగ్యులర్ హాస్టల్‌కు, మరుసటి రోజు ఇన్‌చార్జ్ హాస్టల్‌లో వార్డెన్ విధులు నిర్వర్తించేలా జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. కానీ సంవత్సరాలు తరబడి అదనపు బాధ్యతలు ఉండటం వలన పని ఒత్తిడికి గురవుతున్నారు. ఏ రోజు ఏ సమస్య వస్తుందోనని, ఫోన్ లిఫ్ట్ చేస్తే ఏ సమస్య వినాల్సి వస్తుందోననే టెన్షన్‌తో విధులు నిర్వర్తిస్తున్నారు. ఇలా ఒక రోజు కాదు, రెండు రోజులు ఏళ్ల తరబడి టెన్షన్‌తోనే విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో చాలా మంది వార్డెన్లు చిన్న వయసులోనే బీపీ, షుగర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నారు. ఇన్‌చార్జ్ బాధ్యతలు తప్పించాలని అనేక సార్లు జిల్లా ఉన్నతాధికారులను కోరినప్పటికీ తమ ఆవేదనను ఏమాత్రం పరిగణలోకి తీసుకోవడం లేదని అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న వార్డెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

డివిజన్ అధికారులకు కూడా అదనపు బాధ్యతలు :

సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్, అనంతపురం, గుత్తి, ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూవో పోస్టులు, ఉరవకొండ ఏబీసీడబ్ల్యూవో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయితే ఉన్నతాధికారులు సోషల్ వెల్ఫేర్ డీడీ బాధ్యతలను బీసీ వెల్ఫేర్ డీడీకి, బికెఎస్ ఎస్సీ హాస్టల్ గ్రేడ్-1 వార్డెన్ రామునాయక్‌కు అనంతపురం ఇన్‌చార్జ్ ఏఎస్‌డబ్లూయవో బాధ్యతలు అప్పగించారు. అలాగే గుత్తి ఏఎస్‌డబ్ల్యూవో బాధ్యతలు తాడిపత్రి ఏఎస్‌డబ్ల్యూవో శ్రీనివాసులుకు, ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూవో బాధ్యతలు కళ్యాణదుర్గం ఏఎస్‌డబ్ల్యూవో రామ్మోహన్‌కు అదనంగా అప్పగించారు. అలాగే ఉరవకొండ ఏబీసీడబ్ల్యూవో (ఎఫ్ఏసీ) బాధ్యతలు అనంతపురం మూడో రోడ్డులో ఉన్న బీసీ బాయ్స్ హాస్టల్స్ వార్డెన్ మస్తాక్‌కు అదనంగా బాధ్యతలు అప్పగించారు. ఇలా అదనపు బాధ్యతలతో డీడీతో పాటు ఏఎస్‌డబ్ల్యూవోలు, వార్డెన్లు పని ఒత్తిడికి గురవుతున్నారు.

ఖాళీగా ఉన్న వార్డెన్‌కు జీతాలు :

జూన్‌లో జరిగిన బదిలీల్లో శెట్టూరు ఎస్సీ బాయ్స్ హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్న షరీఫ్ ఎస్సీ గుత్తి కాలేజ్ బాయ్స్ హాస్టల్‌కు బదిలీ అయ్యారు. అయితే అక్కడ విద్యార్థులు లేకపోవంతో ఈ విద్యా సంవత్సరం నుండి ఆ హాస్టల్ మూతపడింది. దీంతో వార్డెన్ ఎలాంటి విధులు నిర్వర్తించకుండా సొంత పనులు చేసుకుంటున్నారు. అయినా కూడా జిల్లా కార్యాలయం అధికారులు ఆయన ఎఫ్ఆర్ఎస్ కూడా పరిశీలన చేయకుండా గత రెండు నెలల జీతాలుగా మంజూరు చేయడం గమనార్హం. దీనినిబట్టి చూస్తే జీతాలు మంజూరు చేసే అధికారి ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. చుక్కలూరు హాస్టల్ వార్డెన్ గురుప్రసాద్ మూడు హాస్టల్స్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అందులోని ఒక హాస్టల్‌ను హాస్టల్ మూతపడంతో ఖాళీగా ఉన్న వార్డెన్ షరీఫ్‌కు అప్పగిస్తే ఆయనకు పనిఒత్తిడి తగ్గిపోతుంది. కానీ జిల్లా అధికారులు ఆ విధంగా ఆలోచన కూడా చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. అయితే దీనిపై ఎస్సీ, బీసీ వెల్ఫేర్ రాష్ట్ర ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే. దీనిపై వివరణ అడిగేందుకు వార్త విలేఖరి ఎస్సీ, బీసీ వెల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారికి ఫోన్ చేస్తే స్పందించలేదు.

రాజకీయాలకు అతీతంగా లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలు

- లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు

వృద్ధురాలిని పరీక్షిస్తున్న డాక్టర్ మన్నీ

పామిడి, ఆగస్టు 17 ప్రభాతవార్త

పేదరికాన్ని పారద్రోలటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న లయన్స్‌క్లబ్ రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలను చేపడుతోందని ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, ఆసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపం నందు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారు ఆదివారం ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. కంటి చూపు బాగుండటం ద్వారానే ఎవరికి వారు తమ పనులను సులువుగా చేసుకోగలరని కంటిచూపు లేకుంటే జీవితం అంధకారమే అన్నారు. అధ్యక్షులు రఘువీర్‌రావు మాట్లాడుతూ కంటి చూపు మానవ జీవిత గమ్యానికి మార్గాన్ని చూపిస్తుందని తెలిపారు. లయన్స్‌క్లబ్ ద్వార ఆరోగ్యం పరంగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ తోటి వారిని సేవా దృక్పదం వైపుగా నడిపిస్తున్నామని తెలియజేశారు. శంకరకంటి ఆసుపత్రి కంటి వైద్యనిపుణురాలు డాక్టర్ మన్నీ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కళ్ళను నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ మన్నీ కంటి చూపు మందగించిన 120 మందిని పరీక్షించి అందులో 48 మందిని ఆపరేషన్లకు రెఫర్ చేశారు. కంటి పరీక్షలను చేయించుకోవటానికి వచ్చిన ప్రజలతో శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండఫం కిటకిటలాడగా ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి విశేష స్పందన లభించినట్లైంది. అధ్యక్షులు రఘువీర్‌రావు కంటి పరీక్షలు చేయించుకోవటానికి వచ్చిన వారందరికీ అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా చైర్‌పర్సన్స్ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ శాంతిప్రియ, ప్రధాన కార్యదర్శి పట్రా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు జయరాం, సహాయ కార్యదర్శి షేక్షావలి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పట్రా నరేష్‌కుమార్, శంకరకంటి ఆసుపత్రి మేనేజర్ రాకేష్, లక్ష్మీ, శంకర్‌కంటి హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో

ఘనంగా పల్లె ఉమా గారి జయంతి వేడుకలు

పల్లె ఉమా చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, ఆగస్టు 17 పభాతవార్త

అనంతపురం పట్టణంలో ఉన్న శ్రీకృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో శ్రీ బాలాజీ విద్యాసంస్థల అధినేత పల్లె రఘునాథ్ రెడ్డి సతీమణి దివంగత పల్లె ఉమా జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్.ఎన్.నారాయణ రెడ్డి మొదటగా పల్లె ఉమా చిత్రపటానికి పూల దండ వేసి తర్వాత విద్యార్థిని విద్యార్థులకు స్వీట్స్ అందజేశారు. తర్వాత అనంతపురం పట్టణం మారుతీనగర్ మూడవ క్రాస్‌లో వున్న సురక్ష వృద్ధాశ్రమం దగ్గర వెళ్లి అక్కడ వున్న వృద్ధులకు నిత్యావసర సరుకులు, బ్రెడ్, ఫ్రూట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

21వ కలెక్టరేట్ ఎదుట ధర్నా

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త

ఎస్.హరినాథరెడ్డి

అన్ని రకాల దివ్యాంగుల సదరం సర్టిఫికెట్లను ఈ సంవత్సరం జనవరి నుంచి రీ వెరిఫికేషన్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ సర్టిఫికెట్లను ఈనెల 10వ తేదీ నుంచి ఆయా సచివాలయాల పరిధిలో ఉన్న వాళ్ళందరికీ కొత్త సదరం సర్టిఫికెట్లను ఇస్తున్నారు. ఇందులో ఎంతోమంది అర్హత కలిగిన వారికి సదరం సర్టిఫికెట్లను రిజెక్ట్ చేశారు. మరి కొంతమందికి తాత్కాలిక సదరం సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది. దీని వలన వచ్చే సెప్టెంబర్ నుంచి వీళ్ళందరి పింఛన్లను ఆపవేయడం జరిగిందని ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ ఎస్.హరినాథరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనర్హుల వికలాంగుల పింఛన్లను ఏరి వేస్తామని, అర్హత కలిగిన ఎంతో మంది దివ్యాంగులను పింఛన్లు ఆపివేసి వారి పొట్టగొట్టడం జరుగుతోంది. అన్ని రకాల దివ్యాంగుల సంఘాలతో పాటు, ఇతర కుల ప్రజా సంఘాలు అన్నిటిని కలుపుకొని ఈనెల 21న అనంతపురం కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతోంది. పింఛన్ రద్దు అయిన వారే కాకోకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలివచ్చి మన దివ్యాంగుల వాణిని వినిపించాలని పిలుపునిచ్చారు.

సివిల్ సప్లై హమాలీ యూనియన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా హరి, శ్రీనివాసులు

సివిల్ సప్లై హమాలీ యూనియన్ మహాసభలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ, హాజరైన హమాలీ కార్మికులు

అనంతపురం ఆగస్టు 17 ప్రభాతవార్త

సివిల్ సప్లై హమాలీ యూనియన్ నగర నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా హరి, శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎంపిక చేయబడ్డారు. ఆదివారం నగరంలో మెడికల్ రెప్రజెంటేటివ్ సమావేశపు హాలులో సిఐటియు అనుబంధ యూనియన్ అయిన సివిల్ సప్లై హమాలీ యూనియన్ 5వ మహాసభలు నిర్వహించారు. ఈసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు క్రిష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగమణి, నాగేంద్ర కుమార్, హమాలీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఆర్.వి.నాయుడు హాజరైయ్యారు. ఈ సభకు శుభాన్ అధ్యక్షత వహించాడు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు క్రిష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని వున్న బిజెపి,రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇరువురు కలిసి కార్మికులు హక్కులను కాలరాస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నాడు. 44 కార్మిక చట్టాలను తొలగించి 4లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చారన్నాడు. ఇది కార్మికుల హక్కులను కాలరాసే విధంగా వుందని, తక్షణం కేంద్రం లేబర్‌కోడ్‌ను తొలగించాలని ఆయన డిమాండ్ చేశాడు. అదేవిధంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం హమాలీలకు, అల్ప సంఖ్యాక వర్గానికి ఇబ్బందికరమైన నగదు బదిలీ పథకాన్ని ప్రవేశపెట్టాలని ఆలోచిస్తుందన, తక్షణం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశాడు. రాష్ట్రంలోని సివిల్ సప్లై విభాగంలో పనిచేస్తున్న హమాలీలకు హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరుతున్నా కాలయాపన చేస్తోందని, కనీసం ఈఎస్ఐ పథకాన్ని అమలు చేయాలని పథకాలన్ని అమలు చేయాలన్నాడు. హమాలీలకు ప్రతి నెల 5న వేతనాలు, ఈఎస్ఐ పథకం అమలు, స్టాక్ పాయింట్ల వద్ద మంచినీరు, మరుగుదొడ్లు, దసరా బోన్, దుస్తులు అందించాలని ఆయన డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గోపాల్, ఆఫీస్ ఇన్‌చార్జ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు. సివిల్ సప్లై హమాలీ నూతన నగర కమిటిలో కోశాధి కారిగా ఈశ్వర్, ఉపాధ్యక్షుడుగా అక్కులప్ప, సహాయ కార్యదర్శిగా సురేష్, కమిటి సభ్యులుగా శంకర్,హనుమంతరెడ్డి, చిన్న హనుమంతు, సూరి, రామ చంద్ర,గోవిందు, నాగరాజు, విజయ్, గోవిందు,శివలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డీఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి సేవలను మరవులేనివి

డీఎస్‌డబ్ల్యూవోను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 17 ప్రభాతవార్త

ఎస్సీ హాస్టల్స్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు రామునాయక్, ప్రధాన కార్యదర్శి సురాంజినేయులు ఆధ్వర్యంలో ఆదివారం నగరలోని బీసీ స్టడీ సర్కిల్‌లో ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డికి సన్మానసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎస్‌డబ్ల్యూవోలు రామ్మోహన్, నరసింహరావు, శ్రీనివాసులు, వార్డెన్లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వక్తులు మాట్లాడుతూ ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు పదిన్నర సంవత్సరాలు పనిచేసి అందరి మన్నలలు పొందారన్నారు. వార్డెన్లు లేదా ఉద్యోగులకు ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కరిస్తారన్నారు. ఆయన తాను అధికారి అనే అహం లేకుండా అందరితో కలిసి మెలిసి ఉంటారన్నారు. ఇలాంటి అధికారికి పదోన్నతి రావడం సంతేషమే కానీ మరొక జిల్లాకు బదిలీ కావడం కొంచెం బాధగా ఉందన్నారు. డీఎస్‌డబ్లూయవో దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ తనకు మొదట రైల్వే కోడూరులో ఏఎస్‌డబ్ల్యూవోగా పోస్టింగ్ వచ్చిందని, కొన్ని నెలలనే తాడిపత్రికి బదిలీ అయ్యానని, ఆ తర్వాత అనంతపురంకు బదిలీ అయ్యానని, అక్కడ పనిచేస్తున్న సమయంలో డీఎస్‌డబ్ల్యూవోగా పదోన్నతి పొంది అన్నమయ్య జిల్లాకు బదిలీ అయ్యానన్నారు. దాదాపు పదిన్నర సంవత్సరాలు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పనిచేశానని, తాను పనిచేసిన కాలంలో అందరిలో కలిసి మెలిసి ఉన్నానని, పదోన్నతి రావడం సంతోషకంగా ఉందని, కానీ మరొక జిల్లాకు బదిలీపై వెళ్తున్నందుకు కొంచెం బాధగా ఉందన్నారు. భవిష్యత్తులో అవకాశం వస్తే అనంతపురం జిల్లాకు వస్తానన్నారు. ప్రతి ఒక్కరు మీ డ్యూటీలను కరెక్ట్‌గా చేయాలని, అలా డ్యూటీ కరెక్ట్‌గా చేస్తే ఎలాంటి సమస్యలు రావని, బాగా పనిచేయాలని సూచించారు. అనంతరం డీఎస్‌డబ్ల్యూవోను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ జిల్లా కార్యాలయం ఉద్యోగులు, హాస్టల్స్ వార్డెన్లు పాల్గొన్నారు.

నేడు ధ్యాన శివుని విగ్రహావిష్కరణ

ధ్యాన శివుని వద్ద చేపట్టిన నిర్మాణ పనులు

తాడిపత్రి, ఆగస్టు 17, ప్రభాతవార్త

అనంతపురం వైపు నుంచి తాడిపత్రి ప్రవేశ మార్గం వద్ద ఏర్పాటు చేసిన ధ్యాన శివుని విగ్రహాన్ని సోమవారం ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆవిష్కరించనున్నారు. విగ్రహావిష్కరణను పురస్కరించుకొని ధ్యాన శివుని చుట్టూ నిర్మాణ పనుల పూర్తి, పరిసరాల్లో దెబ్బతిన్న రోడ్డు మరమ్మతు పనులను జేసీ అనుచరులు శరవేగంగా చేపట్టారు. అనంతపురం వైపు నుంచి కృష్ణపట్నం, అమరావతిలకు వెళ్లే రెండు జాతీయ రహదారులు తాడిపత్రి ప్రవేశ మార్గం వద్దే విడిపోతుండటంతో తాడిపత్రి ప్రత్యేకతను చాటేలా ధ్యానశివుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. జేసీ ప్రధాన అనుచరుడు ఎస్వీ రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో విగ్రహం చుట్టూ ఆహ్లాదకర వాతావరణం ఉండేలా ఆదివారం సాయంత్రానికి నిర్మాణ పనులను పూర్తి చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నివ్వడంతో ధ్యాన శివుని విగ్రహావిష్కరణ జాతీయ రహదారిపై ఓ ప్రత్యేకతను సంతరించుకోనుంది. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసుకోవాలని పోలీసులు కోరవడం చర్చనీయాంశంగా మారింది.

ధ్యాన శివుని పక్కన జాతీయ రహదారిని చక్కబిద్దుతున్న దృశ్యం

శరవేగంగా అభివృద్ధి పనులను చేపడుతున్న జేసీ అనుచరులు

బాబు పాలనంతా మోసాలు, దగాతోనే కొనసాగుతుంది

- ఎన్నికల సమయంలో మహిళలకు ఉచిత బస్సు అని ఇప్పుడు షరతులు విధిస్తున్నారు
- రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ సాధిక్.

రుద్రంపేటలో బాబు షూరిటీ, మోసం గ్యారంటీ నిర్వహిస్తున్న ఎంపీటీసీ మహబూబ్ వైఎస్ఆర్సిపి నాయకులు,

అనంతపురం రూరల్,ఆగస్ట్ 17 ప్రభాతవార్త

నారా చంద్రబాబు నాయుడు మోసాలు దగాతోనే అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమే ఆయన నైజం అని రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ, ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ , వైయస్సార్ సిపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామపంచాయతీలో వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, అనంత అర్బన్ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు బాబు సూర్యుడి మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి, గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి బాబు చేస్తున్న మోసాల గురించి వారు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మహబూబ్ బీ, ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్, వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ప్రజలతోపాటు 18 సంవత్సరాల గలిగిన యువతలకు ఇంటికి నెలకు 1500 రూపాయలు, అదేవిధంగా 50 సంవత్సరాలు పైబడిన బీసీ ఎస్సీ, ఎస్టీ మహిళలకు పింఛన్లు అందజేస్తామని తెలియ జేయడంతో పాటు, రాష్ట్రంలోని మహిళలు రాష్ట్రంలో ఎక్కడైనా ప్రయాణించే విధంగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కలిగిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఆయన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నేటికీ కొన్ని హామీలు తూతూ మంత్రంగా కొనసాగించడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో మహిళలు ఆర్టీసీ బస్సులో రాష్ట్రంలో ఎక్కడైనా ప్రయాణిం చొచ్చు అనే ఆమెని గాలికి వదిలేసి శరతో కూడిన ఆమెని కొనసాగించడం జరుగుతుందని, అదేవిధంగా 18 సంవత్సరాల పైబడిన యువతులకు ఇస్తామన్న నెల నెల 18 వందల రూపాయలు హామీని ఇంతవరకు నెరవేర్చడం లేదన్నారు. అంతేకాక 50 సంవత్సరాల పైబడిన ఎస్సీ, ఎస్టీ బీసీ మహిళలకు వృద్ధాప్య పింఛను అందిస్తామన్న ఆమె మాట ఊసే లేదన్నారు. అందుకే రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన, మోసాలు దగాతోనే వచ్చి రాష్ట్ర ప్రజలను మోసగించడం జరిగేదని, ఇప్పుడు మాత్రం రాష్ట్రంలోని మహిళలను, యువతలను మరింత మోసగించి అధికారం లోకి రావడం జరిగిందన్నారు. ఇప్పటికైనా నారా చంద్రబాబు నాయుడు ఎన్ని కల సమయంలో ఇచ్చిన హామీలను ఇటువంటి షరతులు లేకుండా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ అశోక్ రెడ్డిరుద్రంపేట పంచాయతీ వైఎస్సార్ సీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రమణారెడ్డి, బుల్లెట్ లక్ష్మారెడ్డి, విజయ్ కుమార్, అవేట రామ్మూర్తి, వెంకటేష్, పరందామా, చెన్నకేశవులు, వెంకట్ రాముడు, కాజా, నారాయణరెడ్డి, అక్కమ్మ, జయమ్మ, నాగవేణి, పద్మావతి, నాగరాజు, కృష్ణవేణి పాల్గొన్నారు

సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో వసతుల పట్ల విద్యార్థి విభాగం నాయకుల ఆవేదన

**కూడేరు, ఆగస్టు 17

04ATP13_04ATP13.qxd 17-08-2025 PM 10:26 Page 1

ముఖ్యమంత్రి చంద్రబాబు చలవే రాయలసీమకు కృష్ణా జలాలు

- చెర్లోపల్లి రిజర్వాయర్ నుంచి పట్టణానికి త్రాగునీటి అందిస్తాం - చెర్లోపల్లి రిజర్వాయర్ నుంచి కుప్పంకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే , గంగపూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, ఆగస్టు 17 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చలవతోని రాయలసీమకు త్రాగు, సాగునీరు అందుతుందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం కది రూరల్ మండలంలోని చెర్లోపల్లి రిజర్వాయర్ నుంచి కుప్పం బ్రాంచ్ కెనాల్ కూ హంద్రీనీవా నీటిని ఎమ్మెల్యే కూటమి నాయకులతో కలిసి విడుదలచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగుదేశం, జనసేన, బిజెపిపార్టీలసమన్వయంతో ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు నాయకత్వం లో కూటమి ప్రభుత్వం ఏర్పడి రాష్ట్రంలో శాస్త్రీయ అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకాన్ని దివంగత నేత నందమూరి తారకరామారావు మానసిక పుత్రికగా రూపకల్పన చేస్తే టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేశారన్నారు. బాబు హయాంలోనే రాయల సీమకు కృష్ణజలాలు వచ్చాయని గుర్తు చేశారు. తమ ప్రభుత్వ హయాంలో చెర్లోపల్లి నుండి కుప్పం నీళ్లు తీసుకు వెళ్తున్నామని గత ప్రభుత్వ నాయకులు జలదీక్ష చేపట్టారని జలదీక్షలు చేపట్టిన చిత్తశుద్ధి గల తమ ప్రభుత్వ హయాం లోనే రైతాంగానికి తోడ్పాటు అందిస్తున్నామన్నా రు. ఈ ప్రాంత రైతాంగానికి అన్యాయం చేయ మని ఇక్కడే కాదు పక్కనే ఉన్న పులివెందులకు కూడా నీటిని అందించామని అది కూటమి



రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

ప్రభుత్వానికి నిదర్శనం అన్నారు. ప్రస్తుతం హంద్రీనీవా లైనింగ్ పనులు జరుగుతుంటే కొంత మంది రైతులుకు భూగర్భ జల అడుగంటుతా యని చెప్తున్నారని వాస్తవానికి ఈ కాలువ ఈ ప్రాంతానికి నీటి ఆయకట్టు లేదన్నారు. ఆయకటు కు నీరు అందించే ప్రాజెక్టు కాదని చెప్పారు. 3850 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నా మని అందుకోసం రూ.200 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. శ్రీశైలం డ్యాం నీటి భాగం అత్యధికంగా నీరు రావడంతో కాలువను వెడల్పు చేసి లైనింగ్ చేపట్టి నీటిని విడుదల చేయటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వీటి వలన రైతాంగానికి ఎలాంటి నష్టం వాటిల్లలేదని రైతుల కోసం అనధికారికంగా చెరువులకు నీటిని నింపేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. చెరువు కట్టలు కూడా బలోపేతం చేసామని గొలుసు కట్టు పనులు కూడా మేమే చేశామని చెప్పారు. రైతాంగానికి అన్ని విధాలుగా ఆదుకునేందుకు గతంలో కాలసముద్రం పట్నం ముత్యాల చెరువులకు నీరు అందించామని ప్రస్తుతం తలుపుల, గాండ్లపెంట, నంబూ లపూలుకుంట మండలాలకు సైతం చెరువు లకు మీరు అందించి నింపుతామని చెప్పా రు. ముఖ్యమంత్రి పట్టుదలతోనే హంద్రీ నీవాని పూర్తి చేసి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నామని వివరించారు. చెర్లోపల్లి రిజర్వాయర్‌నుండి కదిరి పట్టణా నికి తాగునీటి సమస్య తీర్చడానికి అమృత్ టు పథకం ద్వారా 23 కోట్లతో టెండర్లు కూడా పూర్తి అయ్యాయని పనులు కూడా తొందరలోనే పూర్తిచేసి కదిరి పట్టణానికి తాగునీటి సమస్య తీరుస్తామన్నారు. రాయలసీమ ప్రాంతాని కి మంచి చేశారంటే అది ముఖ్యమంత్రి ఘనత అన్నారు. బైపాస్‌రోడ్డుసైతం గతంలో తమ ప్రభు త్వంలోని మొదలుపెడితే అర్థాంతరంగా ఆగిపో యి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎడాది కాగానే పనులను పూర్తి చేసి ప్రారంభిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వాలకు పాలకులకు చిత్తశుద్ధి ఉండాలన్నారు. లైనింగ్ పనులు సమయములో రైతాంగానికే నష్టం వాటిల్లుతుంటే తమ కార్యకర్తలు వెళ్లి ఉన్నతాధికారులు చర్చించి తగు న్యాయం చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. హెచ్యన్ ఎస్ కాలువ కాంట్రాక్టర్లు అధికారులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండలం కన్వీనర్ చెన్నకేశవులు, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారధి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్, యువ నాయకుడు చిన్న, మున్సిపల్ చైర్మన్, దిల్షా ఉన్నిసా. బహుద్దిన్, కార్యకర్తలు నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..!

ధర్మవరం రూరల్ ఆగస్టు 17 ప్రభాతవార్త

ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో పలు సేవా కార్యక్రమాలు మంత్రి సత్యకుమార్‌యాదవ్ చేప ట్టారు. అందులో భాగంగా తొలత సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) ద్వారా 31 మంది లబ్ధిదారులకు రూ.15,13,747/విలువైన చెక్కుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన ఎన్టీఆర్ వైద్యసేవలద్వారా వైద్యసహాయం అందుతున్నదని తెలిపారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడి సహాయంఅందించడంద్వారా వారి జీవితా ల్లో వెలుగులునింపడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.కుల,మత, రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా ప్రజల అవసరాలే మాకు ప్రాముఖ్యమనితెలిపారు. పేదలకు ఎప్పుడై నా ఆరోగ్య సమస్యలు తలెత్తితే తక్షణమే తన కార్యాలయాన్ని సంప్రదించవచ్చని మంత్రి సత్య కుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. త్వరలో ప్రారం భం కానున్న అటల్ బిహారీ వాజ్పేయి క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 టీ-షర్టులను మంత్రి ఆవిష్కరించారు. క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వం, ఐకమత్యం పెంపొందుతాయని, యువతచురుకుగా క్రీడలలోపాల్గొని తమ ప్రతిభ ను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ధర్మవరం పట్టణంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. అటల్ బిహారీ వాజ్పేయి క్రికెట్ టోర్నమెంట్‌ను గత సంవత్సరం విజయవంతంగా నిర్వహించిన ట్లు మంత్రి గుర్తుచేశారు. అదేవిధంగారెండో సీజన్ ను మరింత విస్తృత స్థాయిలో, ఎక్కువమంది యువత పాల్గొనేలా, క్రీడాస్ఫూర్తిని పెంపొందించే లా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, క్రికెట్ కోచ్ రాజశేఖర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణ శ్రీ, లీలావతి, శ్యామ్ రావు, మైనార్టీ నాయకులను నబి రసూల్, అనిల్, గిరిరాజు నగేష్, నాయకు లు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నమ్మిన సిద్ధాంతాల కోసం పనిచేసిన వ్యక్తి కామ్రేడ్ శివన్న

-సంస్మరణ సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి -శివన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి

దివంగత శివన్న చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

సంస్మరణ సభలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి

ఉరవకొండ, ఆగస్టు 17 ప్రభాతవార్త

సమ సమాజ స్థాపన, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం అహర్నిషలు శ్రమిస్తూ తన తుదిశ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీలోనే కొనసాగిన దివంగత కామ్రేడ్ ఎస్.శివన్న సేవలు మరువలేనివని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఐదుకల్లు సదాశివన్ భవనంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నేత కామ్రేడ్ ఎస్.శివన్న సంస్మరణ సభ తాలుకా కార్యదర్శి జి.మల్లికార్జున అధ్యక్షతన జరుగగా ఆయనతోపాటు జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొలుత కామ్రేడ్ ఎస్.శివన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి మాట్లాడుతూ శివన్న మరణం ఆయన కుటుంబంతోపాటు కమ్యూనిస్టు పార్టీకు తీరని లోటన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో పేద, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, రైతాంగ సమస్యలపై ఆయన అలుపెరుగని పోరాటాలు చేశారన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున మాట్లాడుతూ ఉరవకొండ ప్రాంతంలో సీపీఐ పార్టీను బలోపేతంచేయడంలో శివన్న కృషి మరువలేనిదన్నారు. ఉరవకొండ పట్టణంలో పార్టీకార్యాలయం నిర్మించడంలో ఆయన కీలకపాత్ర పోషించార న్నారు. నియోజకవర్గంలో కామ్రేడ్ రాకెట్ల నారాయణరెడ్డి, ఛాయాపురం రంగన్న, కోటిరెడ్డి నాయకత్వంలో జరిగిన అనేక పోరాటాల్లో వారితో కలిసి పనిచేశారన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కేశవరెడ్డి మాట్లాడుతూ నిత్యం రైతు, కార్మిక సమస్యలపై ఆయన తన గళాన్ని వినిపిస్తూ వచ్చారని పేర్కొన్నారు. శివన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. సభలో కమ్యూనిస్టు పార్టీ మాజీ నాయకులు రాకెట్ల అశోక్‌కుమార్, రైతు సంఘం నాయకులు వెంకటేశులు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు చెన్నరాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున తదితరులు శివన్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ శివన్న సోదరుడు బసవరాజు, కుమారుడు పురుషోత్తం, కుమార్తె నాగవేణి, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ధనుంజయ, సీపీఐ పార్టీ నియోజకవర్గ నాయకులు రమణ, నాగేంద్ర, రసూల్, సుల్తాన్, బండయ్య, మాల రాముడు, హుసేన్‌బాషా, హనుమంతు, నారాయణమ్మ, ఏఐఎస్ఎఫ్ నాయకులు చందు, పార్టీ, అనుబ ంధ సంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

గుంతకల్లులో సినీనటి అనసూయ సందడి

తగ్గేదేలే అంటూ షోరూంలో సందడి చేస్తున్న సినీ నటి అనసూయ, పక్కన చైర్మన్, ఎమ్మెల్యే , మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సినీనటి అనసూయ

గుంతకల్లు, ఆగస్టు 17 ప్రభాతవార్త

గుంతకల్లు పట్టణంలో సినీనటి అనసూయ సందడి చేశారు. ఆదివారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంతో కలిసి ఆమె రైల్వే స్టేషన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ సివిఎన్ మౌళిక శిల్పి" 5వషోరూంను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెనుకబడిన గుంతకల్లు నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పిస్తూ అందరికీ అందుబాటు ధరలో షోరూంను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనసూయ మాట్లాడుతూ వివాహాది శుభకార్యాలతో పాటు సాధారణ మహిళలకు కూడా సరసమైన ధరలో పట్టు వస్త్రాలు అందుబాటులో వుంచారని పేర్కొన్నారు. అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు, టిడిపి పట్టణ అధ్యక్షులు బోయ గుణశేఖర్, మండల అధ్యక్షుడు రామన్న చౌదరి, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు యుగంధర్ చౌదరి, షోరూం చైర్మన్ వెంకటేష్, కుటుంబ సభ్యులు ఈశ్వరయ్య, లయన్స్‌క్లబ్ మీడియా చైర్మెన్ జగన్నాథ్, నాయకులు బిఎస్ కృష్ణారెడ్డి, ఫజులు, బిజెపి నాయకులు హరిహరనాథ్, తదితరులు పాల్గొన్నారు.

అందరికి న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యం -మంత్రి సవితమ్మ

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ దృశ్యం.

సోమందేపల్లి ఆగస్టు 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి ఒక్కరికి అండగా ఉండి,పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు మంత్రి సవిత, తేదేపా పార్టీ కార్యాలయంలో ఆదివారం పలువురికి సియం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసారు మంత్రి సవిత,ఇందులో భాగంగా సోమందేపల్లికి చెందిన రంగన ఉపేంద్ర కు సియం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు,ఈ సందర్భంగా సోమందేపల్లి మండల తొగటవీర క్షత్రీయ సంఘం అధ్యక్షుడు సిసి హరిదాస్,రంగన ఉపేంద్ర,రంగన గోపాల్ సియం చంద్రబాబు,మంత్రి సవితకు ధన్యవాదాలు తెలుపగ,అనారోగ్యాల పాలై,అప్పులు చేసి ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్న ప్రతి ఒక్క నిరు పేదకు సియం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్నారని,ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు.

అనంతపురం నగరంలో ఘనంగా ఆచారాలు సంప్రదాయాలు పుస్తకావిష్కరణ

అనంతపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని ఎన్జీవో హోమ్ లో ఆదివారం అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆచారాలు సాంప్రదాయాలు పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగిం ది. ఈ కార్యక్రమానికి బి.ఈశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించారు. రచయిత ఒంటెద్దు రామలింగారెడ్డి రచించిన ఆచారాలు సంప్రదాయాలు పుస్తకాన్ని జనప్రియ కవి ఏలూరు యంగన్న చేతుల మీదుగా, ఆచార్య రాచపాలెం చంద్రశేఖర రెడ్డి, వైఎస్సార్ లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు గ్రహీత శాంతి నారాయణ సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖ లు, సాహితీవేత్తలు, రచయితలు, కవులు పాల్గొని రచయితకు శుభాకాంక్షలు తెలియజేశారు.పుస్తకంపై సమీక్షను జీవశాస్త్ర అధ్యాపకులు జి.ఎల్.ఎన్. ప్రసాద్, తదితర వక్తలు, రచయితలు మాట్లాడుతూ.. మన సమా జంలో ఆచారాలు, సంప్రదాయాలు అనేవి అనేక కోణా ల్లో మనుషుల జీవితాలను ప్రభావితం చేస్తుంటాయి. కొన్ని శాస్త్రీయమైనవి, నమ్మదగినవి కాగా మరికొన్ని మూఢనమ్మకాలతో నిండివుంటాయి. వాటిని అంధంగా అనుసరించడం కన్నా అవి నిజంగా మన జీవనానికి అవసరమా కాదా అన్న విషయాన్ని తెలుసుకోవడం అవసరం" అని వివరించారు. అదేవిధంగా ఒంటెద్దు రామలింగారెడ్డి ఆచారాలు సంప్రదాయాలు పుస్తకం చదివితే పాఠకులకు ఈ రెండు మధ్య తేడా స్పష్టంగా అవగతమవుతుంది. నిజజీవితంలో ఏ ఆచారం మంచిది, ఏ సంప్రదాయం శాస్త్రీయమైందో, ఏది మారాలి అనేదానిపై స్పష్టత కలుగుతుంది. ఈ పుస్తకం సమాజ మార్పుకు దారితీసే దిశగా ఒక బలమైన ఆయుధంగా ఉపయోగపడుతుంది" అని వ్యాఖ్యానించారు. జిల్లా వ్యాప్తంగా పలువురు రచయితలు, కవులు, కళాకారులు ఈ సభలో పాల్గొని పుస్తకావిష్కరణను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రచయితను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరసం ప్రధాన కార్యదర్శి డాక్టర్ తన్నీరు నాగేంద్ర, యోగేశ్వర నాయుడు, తూముచర్ల రాజారామ్, విశ్వనాథ్ రెడ్డి అనిత అరుణకుమారి, కొత్తపల్లి సురేష్, మధుర, ఎస్ఎన్.బాషా, పూజారి ఈరన్న, నర్సిరెడ్డి, వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆచారాలు సాంప్రదాయాలు పుస్తకావిష్కరణ చేస్తున్న పలువురు ప్రముఖులు, సాహితీవేత్తలు, రచయితలు, కవులు

ప్రభుత్వ విద్యను పరిరక్షించుకొని బడిని నిలబెట్టుకుందాం..!

-ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి -ఉరవకొండలో అట్టహాసంగా యుటీఎఫ్ నూతన భవన ప్రారంభోత్సవం

-హాజరైన మాజీ ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, డాక్టర్ ఎం.గేయానంద్ -భవన ప్రారంభోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుల భారీ ప్రదర్శన

విద్యా సదస్సులో మాట్లాడుతున్న ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి, యుటీఎఫ్ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్సీలు, యుటీఎఫ్ ప్రతినిధులు,ఉరవకొండ పట్టణంలో నిర్మించిన భారీ ప్రదర్శన దృశ్యం

ఉరవకొండ, ఆగస్టు 17 ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యను పరిరక్షించుకొని బడిని నిలబెట్టుకుందామని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి అన్నారు. ఉరవకొండ పట్టణంలోని సీపీపీ నగర్‌లో నూతనంగా నిర్మించి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటీఎఫ్) భవన ప్రారంభోత్సవం ఆదివారం అట్టహాసంగా జరుగగా కార్యక్రమానికి ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వరరావు, డాక్టర్ ఎం. గేయానంద్ ముఖ్య అతిథులుగా హాజరై భవనాన్ని ప్రారంభించారు. అంతకు మునుపు జాతీయ జండాను ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి, ఎస్‌టీఎఫ్ జండాను డాక్టర్ గేయానంద్, యుటీఎఫ్ జండాను ఉరవకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.హెచ్.బి.షాషావలి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటీఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఆర్.రామప్పచౌదరి అధ్యక్షతన జరిగిన విద్యా సదస్సులో ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి మాట్లాడుతూ ఉరవకొండలో యుటీఎఫ్ భవనాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. 9 రకాల పాఠశాలలతో భవిష్యత్తులో ప్రభుత్వ విద్య కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిందన్నారు. ఉపాధ్యాయులు చదువు చెప్పకుండా చేతికి సంకెళ్ళు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక స్ర హ్య రాజ్యాంగ ఆదేశ సూత్రాల్లో ఉందికాని ఆచరణలో లేదన్నారు. ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో డబ్బులు ఇచ్చి ప్రైవేటు రంగంవైపు విద్యార్థులు తరలిపోయే విధంగా చేస్తోందన్నారు. బలిపీఠం ఎక్కబోతున్న ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని చదువుల తల్లిని కాపాడుకోవాల్సిన బాధ్యత యుటీఎఫ్ కార్యకర్తలపై ఉందన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలన్నారు. కొంత మంది గురువులు పుస్తకాల్లో ఉన్నది విద్యార్థులకు నేర్పుతున్నారేగాని సమాజం గూర్చి, శ్రమ విలువల గూర్చి తెలియజేయడం లేదన్నారు. బడి ప్రజాస్వామ్య బద్ధమైన వ్యక్తిని తయారు చేయాలన్నారు. ప్రస్తుత విద్యారంగంలో కేంద్ర ప్రభుత్వం తమ భావజాలంతో నింపేస్తూ చరిత్రను వక్రీకరించి చరిత్రను మార్చి పాఠ్యపుస్తకాలను తెస్తోందన్నారు. ఇది సరైన విధానం కాదని ఇంతవరకు మనం వామపక్ష ప్రజాతంత్ర పోరాటాల ద్వారా సాధించుకున్నవన్నీ ఒక్కొక్కటిగా పోగొట్టుకోవాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వ రంగలోని సంస్థలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయని ఉదాహరణకు బీఎస్ఎన్ఎల్, విద్యుత్ రంగం, 1968 నుంచి ఉన్న పెన్షన్ గ్రాట్యూటీ తదితర రంగాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక విద్యను ప్రపంచ బ్యాంకు ప్రయోగశాలగా మార్చేశారని వాపోయారు. కొఠారి కమీషన్ దేశ భవిష్యత్తు పాఠశాలలో రూపొందుతుందని అందని కానీ పాత ప్రపంచాన్ని మార్చేదిగా ఉండరాదని చెప్పిందన్నారు. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం తర్వాత ఉరవకొండలో పోరాట స్ఫూర్తి, త్యాగం కల్గిన ఉపాధ్యాయులు ఉన్నారని కొనియాడారు. యుటీఎఫ్ భవనం ఉపాధ్యాయ ఉద్యమ అధ్యయన, విజ్ఞాన కేంద్రంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఉత్సాహంగా నృత్యం చేసిన ఉపాధ్యాయులు:

ఉరవకొండలో నూతనంగా నిర్మించి యుటీఎఫ్ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా యుటీఎఫ్ నూతన భవనం నుంచి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా క్లాక్ టవర్ కూడళి వరకు యుటీఎఫ్ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు భారీప్రదర్శన నిర్వహిం చారు. ర్యాలీలో ఉపాధ్యాయులు ఉత్సాహంతో డ్రమ్ములు వాయిస్తూ నృత్యం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భవన ప్రారంభోత్సవం, విద్యా సదస్సులో యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జయచంద్రారెడ్డి, ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య, జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ షాషావలి, మండల విద్యాశాఖ అధికారులు తిమ్మప్ప, వీరన్న, సీపీఎం మండల కార్యదర్శి మధుసూదన్, జిల్లా నాయకులు రాఘవేంద్ర, సంజీవకుమార్, శేఖర్, రాజశేఖర్, దేవేంద్రమ్మ, సరళ, ప్రమీళ, ఈశ్వరయ్య, వెంకటరామిరెడ్డి, రవికుమార్, హనుమంతరెడ్డి, మండల నాయకులు లక్ష్మీనారాయణ, ఎర్రిస్వామి, రఘు, శ్రీనివాసులు, ఉమాపతి, పావన మురళి, జయరాములు, బండయ్య, నాగరాజు, శ్రీనివాసగుప్త, మోడల్ స్కూల్ కన్వీనర్ వెంకటేశులు, ఇస్లాం భాష, శ్రీధర్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న శ్రీ కృష్ణ జన్మాష్టమి కార్యక్రమాలు

ఇస్కాన్ బెంగళూరు ఆధ్వర్యంలో వేడుకలు

శ్రీ కృష్ణునికి ఉయ్యాల సేవ , నృత్యం చేస్తున్న కళాకారులు

హిందూపురం ఆగస్టు 17 ప్రభాతవార్త

ఇస్కాన్ బెంగళూర్ హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో హిందూపురంలో వెయ్యిట్ట వెయ్యిడ టి సారిగా నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శని, ఆదివారాల్లో వైభవంగా జరిగాయి. పట్టణంలోని సూగూరు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం మైదానంలో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన వేదిక లో రెండు రోజులు కూడా ఉదయం 5 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు కొనసాగడం విశేషం. ఇస్కాన్ స్థానిక ఇంచార్జి స్వామీజీ శ్రీ భక్త వృంద గోవింద దాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ భారీ వేడుకల్లో హిందూపురం పరిసర ప్రాంతాలు చెందిన వందలాదిమంది కళాకారులు చేసిన నృత్యం అలరించాయి.

శ్రీ కృష్ణునిగా చిన్నారి తేజశ్వి

శ్రీకృష్ణుని లీలలు, గోవిందుని పాటలు, దశావతారాల విశేషాలు వివరిస్తూ భరత నాట్యం మొదలగు సాంప్రదా య నృత్యాలు చేశారు. జీర్ల ప్రకాష్, చందన దంపతుల కుమార్తె తేజశ్వి శ్రీ కృష్ణుని అలంకరణ విశేషంగా కట్టుకుం ది. హరే కృష్ణ హరే కృష్ణ.. కృష్ణ కృష్ణ హరే హరే.. అంటూ భక్తులు నామస్మరణ తో హోరోత్తించారు. అనంత రం స్వామీజీ భగవద్గీత విశిష్టత పై భక్తులకు ఉపదేశం అందించారు. ఉట్టి కొట్టిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. శ్రీ కృష్ణ ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు, పుష్పార్చన, ఉయ్యాల సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో స్వామి చరణ్ దాస్, చారు కీర్తి, నిమ్మకాయల రాము, ఏపీఎస్ఆర్టీసీ రత్నం, ఈడిగ ప్రకాష్ పాల్గొన్నారు.